ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు : డిఎస్పీ గోవిందరావు

విశాలాంధ్ర-భోగాపురం: రానున్న శాసనసభ ఎన్నికలలో అల్లర్లకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి ఆర్. గోవిందరావు హెచ్చరించారు. మండలంలో లింగాలవలస గ్రామంలో రానున్న సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ప్రజలకు అవగాహన కార్య క్రమం శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో లోపల బయట జరిగే పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తామన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 100 మీటర్ల దూరంలో అనవసరంగా వ్యక్తులు సంచరించడం, గుమిగూడడం చేయకూడదన్నారు. కేవలం ఓటు వేసేందుకు వచ్చిన వారు మాత్రమే పోలింగ్‌స్టేషన్ వద్దకు వచ్చి వరుసలో నిల్చొని ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో భోగాపురం ఎస్‌హెచ్ఓ ఏ రవికుమార్, ఎఎస్ఐ రాజు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి

కలెక్టరేట్లో సెల్ఫీ పాయింట్ ను ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఎంతో విలువైన తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి కోరారు. మే 13న జరిగే ఎన్నికలకు జిల్లాలో ఏర్పాట్లు వేగవంతం చేసినట్లు ఆమె తెలిపారు. కలెక్టరేట్ పోర్టికోవద్ద ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ ను కలెక్టర్ నాగలక్ష్మి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కొత్తగా ఓటు హక్కు పొందేందుకు మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉందన్నారు. అర్హత ఉన్న వారంతా ఈనెల 14లోగా ఓటు కోసం దరఖాస్తు చేయాలని, వారి దరఖాస్తులను పరిశీలించి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 14లోగా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే వచ్చే నెలలో జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లభిస్తుందన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లను చైతన్యపరిచేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, హిజ్రాలు, యువత, మహిళలు, పెన్షనర్లు, క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని, వారానికి రెండు కార్యక్రమాలు చొప్పున షెడ్యూల్ ను రూపొందించామని వివరిం చారు. స్వీప్ లో భాగంగా నియోజకవర్గాలు, మండలాల్లో కూడా అవగాహన కార్య క్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈనెల 18వ తేదీ నుంచి నామినేషన్ల



ప్రక్రియను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్ల స్క్రూటినీ జరుగుతుందని, 29న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఇప్పటికే పిఓలు, ఏపీఓలకు శిక్షణ పూర్తయిందని, రెండో విడత శిక్షణకు ఏర్పాట్లు చేసామని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలుచేసేందుకు ప్రత్యేక బృందాలను నియమిం చామని, క్షేత్ర స్థాయిలో నిఘాను ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు కోటి రూ.54 లక్షలు విలువైన నగదు, మద్యం, వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిఘాను మరింత పెంచుతామని, స్క్వాడ్ ద్వారా క్షేత్ర స్థాయిలో తనిఖీలను ముమ్మరం చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, స్వీప్ నోడల్ ఆఫీసర్, హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌కోటపైనే బొత్స ఫోకస్..!

- పోటీ చేస్తున్న చీపురుపల్లిని వదిలి ఎస్‌కోటపై..
- స్థబ్దతగా ఉన్న వైసీపీ నేతలకు ఆహ్వానాలు
- విశాఖలో పలువురితో చర్చలు

విశాలాంధ్ర-జామి: రాష్ట్ర రాజకీయాలలో కీలకమైననేతగా ఉన్న బొత్స సత్యనారాయణ దృష్టి ఇప్పుడు తను పోటీ చేస్తున్న చీపురుపల్లి నియోజకవర్గంపై లేదట.. తన సతీమణి పోటీ చేస్తున్న విశాఖ ఎంపి స్థానంలో గెలుపు, ఓటములను నిర్ధారించే ఎస్‌కోటపైనే ఆయన ఫోకస్ పెట్టారనే టాక్ ప్రస్తుతం నియోజకవర్గంలో నడుస్తోంది. పరిశీలన చేస్తే ఇది నిజమేనని పలువురు చెప్పకనే చెబుతున్నారు. అందుకు కారణం లేకపోలేదు. ఎస్‌కోట నియోజకవర్గం అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట వంటిది. కానీ గతెన్నికలలో జగన్ మానియా కారణంగా రాష్ట్రవ్యాప్త సునామీలో ఎస్‌కోట సైతం వైసీపీ కైవసం చేసుకుంది. కానీ ఇప్పుడు ఇక్కడ పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వైసీపీలో కీలకమైన నేతగా పేరొందిన ఇందుకూరి రఘురాజు ప్రస్తుత ఎమ్మెల్యేకు వ్యతిరేక వర్గంగా పనిచేస్తున్నారు. అలాగే ఆయన అనుచరులు అంతా ఆయన సతీమణి ఇందుకూరి సుధారాజు ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకోవడమే కాక ఈపార్టీలో కీలక నేతగా మారారు. ఇక ప్రస్తుతం ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావుపై పలు మండలాలనుంచి పలువురునేతలు వ్యతిరేక విమర్శలు చేసారు. ఈనేపధ్యంలో తెలుగుదేశం పార్టీ గతంలో కన్నా మరింత బలంగా మారింది. ఇదే తరుణంలో ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తానని చెప్పిన టీడీపీ యువనేత గొంపకృష్ణ వైసీపీకి ఆశలు కల్పించారు. కానీ ప్రస్తుతం ఆయన తన నిర్ణయాన్ని విరమించుకుని టీడీపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తున్నారు. దీంతో మరింత దిగాలు పరిస్థితిలో వైసీపీ పడిపోయింది. మరోవైపు



వైసీపీనుంచి గ్రామాలలో టీడీపీలోకి చేరికలు ఊపందుకున్నాయి. గ్రామాలలో వైసీపీ నేతలు ఎందుకనో పార్టీ పటిష్టతపై పెద్దగా ఆసక్తి చూపడం లేదనే విమర్శలు వస్తున్నారు. ఈతరుణంలో పరిస్థితిని గమనించిన బొత్స సత్యనారాయణ నేరుగా రంగంలోకి దిగారు. మండలాలలోనూ, కీలకమైన గ్రామాలకు చెందిన నేతలతో నేరుగా మాట్లాడుతున్నారు. కొంతమంది నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న వారిని నేరుగా విశాఖలోని ఎంపి అభ్యర్థి కార్యాలయానికి పిలిపించుకుని చర్చలు జరుపుతున్నారు. మీకు తగిన అవకాశాలు ఇస్తామని, ఈసారిక్రియాశీలకంగా పాల్గొని అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. ఇప్పటికే ఎస్‌కోట నియోజకవర్గంలోని మండలాలలోని పలువురు నేతలతో బొత్స మాట్లాడినట్లుగా తెలిసింది. బొత్సతో మాట్లాడిన అనంతరం సదరు నేతలు పార్టీ కార్యక్రమాలలో స్పీడ్ పెంచుతారా అంటే డౌటే అని ఆపార్టీ కార్యకర్తలే చెప్పుకుంటున్నారు. ఏదిఏమైనా ఎస్‌కోట నియోజకవర్గంపై బొత్స ప్రత్యేక దృష్టి పెట్టడంతో ఈసారి ఎన్నికలు రసవత్తరంగా మారాయని పలువురు వాఖ్యానిస్తున్నారు.

వడదెబ్బకు గురై అనారోగ్యం పాలు కావద్దు

బొద్దాం పిహెచ్సి వైద్యాధికారిని రమాదేవి



విశాలాంధ్ర-వేపాడ : ప్రస్తుతం వేసవి దృష్ట్యా ఉష్ణోగ్రత వేడిమి ఎక్కువగా ఉన్నందున వడదెబ్బకు గురై అనారోగ్యం కొనితెచ్చుకోవద్దని బొద్దాం ప్రాథమిక వైద్యాధికారిణి ఎల్. రమాదేవి సూచించారు. శుక్రవారం బొద్దాం పిహెచ్సి పరిధిలోని తిమిడి హెచ్ డబ్ల్యు సి వశీ గ్రామానికి చెందిన అమ్మ చెరువులో పనిచేస్తున్న ఉపాధి కూలీలతో ఆమె మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తీవ్రమైన ఉష్ణోగ్రత సమయంలో బయట తిరగరాదని, రోడ్లమీద అమ్మే కలుషిత ఆహారాలను తినరాదని, తాజా కూరగాయలతో కూడిన ఆహారం తీసుకోవాలని, మద్యం సేవించకూడదని, నీళ్లు పండ్లు రసాలు కొబ్బరి నీళ్లు మజ్జిగ వంటి ద్రవపదార్థాలను ఎక్కువగా తీసుకోవాలని, రోజుకి 15 గ్లాసుల నీరు త్రాగాలని, ఎండ కాచే సమయంలో బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు టోపీ వంటివి వాడాలని, వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ ప్రదేశానికి చేర్చాలని, చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డను శరీరం అంతా తుడవాలని, చల్లని గాలి తగిలేలా చూడాలని, ఉప్పు కలిపిన మజ్జిగ గ్లూకోజ్ ఓ ఆర్ ఎస్ వంటి ద్రావణాలను త్రాగించాలని, అలాగే వడదేబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదని. దగ్గర్లో ఉన్న పీహెచ్ కి తరలించి ప్రాథమిక వైద్యం అందించాలని పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో ఆమె వెంట పి.హెచ్.సి వైద్య సిబ్బంది ఉన్నారు.

శ్రీ సీతారామాలయ ప్రతిష్ట మహోత్సవం



విశాలాంధ్ర-మెంటాడ: మండల కేంద్రం మెంటాడలోని దిగువ వీధిలో ఈ నెల 15న చైత్ర మాస శుద్ధ సప్తమి నాడు శ్రీ సీతారామాలయ ప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు ఆలయంలో పలు పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 12న సాయంత్రం 4 గంటల నుంచి తిరువీధి కార్యక్రమం, రక్షా సూత్ర బంధన, రుత్విక్ వరుణ, మత్సంగ్రహణం, అంకురారోపణ, యాగశాలార్చణ, ధాన్యాది వాసం, ఈ నెల 13న సుప్రభాత సేవ, ఆరాధన, రామాయణ, సుందరకాండ పారాయణ, పతాక ప్రతిష్ట, అగ్ని ప్రతిష్ట, జలదివాసం, మంగళ శాసనం, అష్ట దిక్పాలక ఆవాహం, వాస్తు యోగేశ్వర దేవత, నవగ్రహ మంటప ఆరాధన, రాత్రి 8 గంటలకు శ్రీమతి కాళ్ల నిర్మల గారిచే సీతారాముల కళ్యాణం హరికథ, ఈ నెల 14న పలు పూజా కార్యక్రమాలతో పాటు రాత్రి 7 గంటల నుంచి ద్రవడ వేద అధ్యాపకులు శ్రీమాన్ ఎస్.టి.పి రాధాకృష్ణాచార్యులచే రామగుణ వర్ణన ప్రవచనాలు, ఈ నెల 15న యంత్ర, విగ్రహ, శిఖర ప్రతిష్ట, అమ్మ వార్ల కు అలంకారం, శాంతి కళ్యాణం, మహాదాశీర్వచనం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా 15వ తేదీ మధ్యాహ్నం 12 గంటల నుంచి ఆలయ సమీపంలో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర-బాడంగి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భోగి గౌరీ అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది . సమస్య పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా గజరాయనవలస ఎంపీటీసీ పాలవలస గౌరు తన సెగ్మెంట్ కి సంబంధించిన లక్ష్మీపురం పంచాయతీ పరిధిలో గల ఉన్న ఒక్క చెత్త సేకరణ చేసే బండి మరమ్మత్తులకు గురైందని చాలాసార్లు దాన్ని మరమ్మతులు చేసినప్పటికీ ఇప్పుడు పూర్తిస్థాయిలో పనికిరాకుండా పోయిందన్నారు. దీనివల్ల పంచాయతీ పరిధిలో ఎక్కువగా చెత్త పేరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త వాహనం మంజూరుచేయాలని అధికారులను కొరారు. గతంలో విద్యుత్ బిల్లులు చెల్లించామని దాని రసీదులను ఇవ్వాలని విద్యుత్ అధికారిని కోరారు. ఈ విధంగా సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం ముగిసింది. కార్యక్రమంలో వారితో పాటు జడ్పిటిసి పెద్దింటి రామారావు. వైస్ ఎంపీపీ బి రమేష్, వైస్ ఎంపీపీ టు సింగిరెడ్డి భాస్కరరావు, ఎంపీడీవో ఆంజనేయులు మండలంలోని ప్రజా ప్రతినిధులు మండల అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో పర్యటించిన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మిశ్రా



విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా శుక్రవారం జిల్లాలో పర్యటించారు. ఆయనకు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్వాగతం పలికారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు తీసుకున్న చర్యలు, సీజర్ మేనేజ్‌మెంట్, ఎన్నికల శిక్షణ తదితర అంశాలను, తన ఛాంబర్‌లో జరిగిన సమావేశంలో కలెక్టర్ వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో సుమారు కోటి,54 లక్షల రూపాయల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకున్న చర్యలను ఎస్పి దీపిక వివరించారు. ఇప్పటివరకు ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులు, తనిఖీలకు సంబంధించిన అంశాలను తెలిపారు. ఎన్నికల కంట్రోల్ రూమును పరిశీలకులు మిశ్రా సందర్శించారు. వివిధ విభాగాల పనితీరును, ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, తీసుకున్న చర్యలను కలెక్టర్ వివరించారు. ఎంసిఎంసి, కంప్లయింట్ సెల్, 24 గంటల కాల్ సెంటర్, సి విజిల్ తదితర విభాగాల పనితీరుపై మిశ్రా ఆరా తీశారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మరోసారి జగనన్నను సీఎం చేసుకుందాం

ఎమ్మెల్యే శంబంగి



విశాలాంధ్ర-బొబ్బిలి : దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అందజేసిన సంక్షేమ సారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మరోసారి సీఎంను చేసుకుందామని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం పురపాలక సంఘం పరిధిలో గల గొల్లపల్లి 11 12 వార్డుల్లో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శంబంగి పాల్గొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అర్హత ఉన్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అంటే దానికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఇదే విధంగా సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు హక్కును ఫ్యాన్ గుర్తుపై వేసి తనను జిల్లా పార్లమెంట్ అభ్యర్థి బెల్లాన చంద్రశేఖర్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం జెసిఎస్ కన్వీనర్ శంబంగి వేణుగోపాల నాయుడు,మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు, జిల్లా జెసిఎస్ కన్వీనర్ శంబంగి శ్రీకాంత్,మున్సిపల్ వైస్ చైర్మన్లు చెలికాని మురళి కృష్ణ,రమాదేవి, 12వ వార్డు కౌన్సిలర్ సావు శారద,వార్డు కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి

-ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి

-దన్నానపేట, గొర్లిపేట, కొత్తపేట గ్రామాల్లో విస్తృత ప్రచారం

-వైసీపీ వార్డు మెంబర్ జనసేన పార్టీలో చేరిక

విశాలాంధ్ర : నెల్లిమర్ల రూరల్ : వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఎన్డీయే కూటమి నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి పిలుపునిచ్చారు. నెల్లిమర్ల మండలంలోని దన్నానపేట, గొర్లిపేట, కొత్తపేట గ్రామాల్లో టీడీపీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు, నెల్లిమర్ల మండల శాఖ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు తదితరులతో కలిసి శుక్రవారం జన విజయయాత్ర నిర్వహించారు. ఉపాధిహామీ పనులు చేపడుతున్న వేతనదారులను నేరుగా కలిసి, తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. మద్య నిషేధం చేస్తామని చెప్పి, వాడవాడలా ఏరులై పారించిందని ఆరోపించారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుపై ఓటువేసి తనను, సైకిల్

గుర్తుపై ఓటువేసి విజయనగరం ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని మాధవి కోరారు. ఈ సందర్భంగా గొర్లిపేట పంచాయతీకి చెందిన టీడీపీ వార్డు మెంబర్ పప్పల రాము తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. కూటమి నాయకులు ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, గురాన అసిరినాయుడు, చందక చిన్నం నాయుడు, పోతల రాజప్పన్న, గదల అచ్చిన్నాయుడు, గొర్లి జగన్నాధం, గొర్లి శ్రీహరి, కలిశెట్టి సీతారాం, నల్లం శ్రీను, గురాన చక్రధర్, కరుమజ్జి గోవింద, పతివాడ అచ్చంనాయుడు, ఆల్తి రామచంద్ర, లెంక రామునాయుడు, సువ్వాని రమణ, రవ్వ నాని, పతివాడ శ్రీనివాస్, హైమ, వాసు తదితరులు పాల్గొన్నారు.

మీకు మంచి జరిగితేనే ఓటు వేయండని చెప్పిన దమ్మున్న నాయకుడు సీఎం జగన్

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట :: పేద ప్రజల సంక్షేమమే వైఎస్సార్సీపీ అజెండా అని, ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని సీతారాంపురం, మామిడిపల్లి గ్రామాల్లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కడుబండికి ఘన స్వాగతం పలికి మంగళహారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి 99.5 శాతం అమలు చేశారని చెప్పారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్ కి దక్కు తుందన్నారు. తన పాలనలో మీకు మంచి జరిగితేనే ఓటు వేయండని చెప్పిన దమ్మున్న నాయకుడు సీఎం జగన్ అని స్పష్టం చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 2014 ఎన్నికల్లో 650 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిలో ఏ ఒక్కటీ అమలు చేయలేదని గుర్తుచేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు కూటమి కట్టి మీ ముందుకు బూటకపు హామీలు, మాయమాటలతో వస్తారని, వారిని నమ్మవద్దని ప్రజలకు సూచించారు. సంక్షేమం, అభివృద్ధికి సీఎం జగన్ సమ ప్రాధాన్యం ఇచ్చారని చెప్పారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వచ్చారని, నాడు-నేడు లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని, ఇంగ్లీష్ మీడియం అమలు చేస్తున్నారని చెప్పారు. పిల్లల చదువుల కోసం తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో అమ్మవడి, విద్యాకానుక, విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. వలంటీర్ల ద్వారా ఇంటి వద్దే పింఛన్లు అంద



జేసేవారమని, చంద్రబాబు తన మనుషులతో ఎన్నికల కమిషన్ కి ఫిర్యాదు చేసి వలంటీర్ల ద్వారా పింఛన్ పంపిణీ చేయనీయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు కుటిల రాజకీయాలకు వృద్ధులు ఇబ్బందులు పడాల్సి వచ్చిందని మండిపడ్డారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్యాను గుర్తుపై రెండు బటన్లు నొక్కి ఎమ్మెల్యేగా తనను, విశాఖ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బొత్స ఝాన్సీ లక్ష్మిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి కోరారు. జెడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, సీతారాంపురం గ్రామ సర్పంచ్ మిడతాన చిన్నంనాయుడు మాట్లాడారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ఫోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, ఎంపీటీసీ గుమ్మడి సన్యాసప్పడు, సర్పంచులు కూనిరెడ్డి వెంకటరావు, యామినీ దేవి, చిట్టిపోలు రమణ, నాయకులు చింతల మూర్తి, నాగరాజు, అప్పలసత్తి, గుడివాడ గోవింద, ప్రసాద్, జేసీఎస్ కన్వీనర్ వాకాడ సతీష్ పాల్గొన్నారు.

కేజీ బివి లో శతశాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-బాడంగి: మండలం కేజిబివి కళాశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రధమ సంవత్సర 31మందికి 31మంది ఉత్తీర్ణత సాధించారు. అలాగే ద్వితీయ సంవత్సరం 23 మందికి 23మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధమ సంవత్సరం 102 మంది కి 78మంది ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరం 96మందికి 90మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. బాలయోగి గురుకుల కళాశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ప్రధమ సంవత్సరం 17మందికి 17మంది ఉత్తీర్ణత సాధించారు.అలాగే ద్వితీయ సంవత్సరం 47మందికి 47మంది ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ రామదాసు తెలిపారు..

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి

లోకం మాధవి పిలుపు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: రాష్ట్రంలో వైయస్సార్సీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఎన్డీయే కూటమి నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి లోకం మాధవి పిలుపునిచ్చారు. నెల్లిమర్ల మండలంలోని దన్నానపేట, గొర్లిపేట, కొత్తపేట గ్రామాల్లో టీడీపీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నం నాయుడు, నెల్లిమర్ల మండల శాఖ అధ్యక్షుడు కడగల ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు తదితరులతో కలిసి శుక్రవారం జన విజయయాత్ర నిర్వహించారు. ఉపాధిహామీ పనులు చేపడుతున్న వేతనదారులను నేరుగా కలిసి, తనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ



2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైసీపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ఈ సందర్భంగా గొర్లిపేట పంచాయతీకి చెందిన టీడీపీ వార్డు మెంబర్ పప్పల రాము తన అనుచరులతో కలిసి జనసేన పార్టీలో చేరారు. కూటమి నాయకులు ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు లెంక అప్పలనాయుడు, గురాన అసిరినాయుడు, చందక చిన్నం నాయుడు, పోతల రాజప్పన్న, గదల అచ్చిన్నాయుడు, గొర్లి జగన్నాధం, గొర్లి శ్రీహరి, కలిశెట్టి సీతారాం, నల్లం శ్రీను, గురాన చక్రధర్, కరుమజ్జి గోవింద, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కల్లబొల్లి కబుర్లు నమ్మొద్దు...

చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఎన్నికల ప్రచారంలో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గ హెడ్ క్వార్టర్స్ లో స్థానికంగా ఉన్న కళింగ వైశ్య సామాజికవర్గ పెద్దలు మాజీ ఎంపీటీసీ హారతి షాహెరా, మాజీ సర్పంచ్ రామచంద్ర షాహెరా, వారణాసి దుర్గాప్రసాద్, జస్తి వేంకటేశ్వరరావు, మొవ్వ వెంకటేశ్వరరావు, తంగుడు మోహనరావు ,కె.ఉమాశంకర్రావు, మండల వెంకట మోహన్‌లను చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి కిమిడి కళా వెంకట్రావు శుక్రవారం వారి వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారి మద్దతు తెలిపారు. అంతకుముందు గరివిడి పట్టణానికి సమీపంలో గల కె ఏ ఆర్ రెసిడెన్సి నందు తెలుగుదేశం పార్టీ టిడిపి నియోజకవర్గ ఎన్నికల కేంద్ర కార్యాలయాన్ని చీపురుపల్లి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిమిడి కళావెంకటరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి కబుర్లను నమ్మవద్దని వారి యొక్క తాటాకు చప్పట్లకు భయపడేది లేదని ఆయన అన్నారు. ఇక్కడ వైయస్సార్



కాంగ్రెస్ పార్టీ నాయకులకు దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజా సంక్షేమం పట్టదు అన్నారు. రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భూ కబ్జాలు మద్యం మాఫియా. ఇసుక మాంగనీస్ మాఫియాలకు తెర లేపింది అన్నారు. ఎన్నికల ముందు సంపూర్ణ మధ్య నిషేధం చేస్తానని ప్రకటించి పదవి చేపట్టిన జగన్మోహన్ రెడ్డి కల్తీ మద్యాన్ని నాశరకు మద్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ నిరుపేదల జీవితాలతో చెలగాటం ఆడుకుంటూ వాళ్ళ రక్తాన్ని తాగుతున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో గద్దె బాబురావు రౌతు కామునాయుడు దన్నాన రామ చంద్రుడు పైల బలరాం సేనాపతి శ్రీనివాసరావు కెల్ల రామారావు రెడ్డి గోవిందనాయుడు ఆరతి సాహూ సబ్బి సోనియా తదితరులు పాల్గొన్నారు.

ర్యాండమైజేషన్ ద్వారా ఇవిఎంల కేటాయింపు



విశాలాంధ్ర-విజయనగరం: వచ్చే ఎన్నికల్లో వినియోగించేందుకు ర్యాండ మైజేషన్ ద్వారా ఇవిఎంలను కేటాయించారు. స్థానిక ఎన్ఐసి కార్యాలయంలో, రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి శుక్రవారం ఈ ప్రక్రియను నిర్వహించారు. కంప్యూటర్ ర్యాండమైజేషన్ ద్వారా వివిధ నియోజకవర్గాలకు ఇవిఎంలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి దీపిక, జెసి కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇవిఎంల నోడల్ అధికారి బి.ఉమాశంకర్, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, ఎం.వి.నర్సింహరాజు, రెడ్డి శంకర్రావు, కె.సోములు, ఎం.రవి, ఎం.ప్రవీణ్‌కుమార్, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

16న నారా చంద్రబాబు, పవన్ ల రాక

కూటమి అభ్యర్థి పూసపాటి అదితి వెల్లడి

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 16వ తేదీన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మధ్యాహ్నం 3 గంటలకు విజయనగరం నియోజక వర్గంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ పర్యటన విషయమై చర్చించుటకు శుక్రవారం అశోక్ గారి బంగ్లాలో పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు , తెలుగుదేశం- జనసేన - బీజేపీ కూటమి విజయనగరం శాసనసభ అభ్యర్థి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు నియోజకవర్గ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. అధినేతల పర్యటనలో భాగంగా నిర్వహించు భారీ బహిరంగ సభను విజయనగరం పట్టణం బాలాజీ జంక్షన్ వద్ద నిర్వహించుటకు నిర్ణయించడమైనది. అదేవిధంగా ఈ సమావేశంలో పర్యటన ఏర్పాట్లు గురించి, స్థానికంగా ఉన్న ప్రజాసమస్యలను గుర్తిం చడం, నియోజకవర్గ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించడం మరియు ఎన్నికల అధికారుల నుండి అనుమతులు తీసుకోవడం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సభ నిర్వహించు బాలాజీ జంక్షన్ ప్రాంతాన్ని సందర్శించారు.

అక్రమంగా 89,530 తరలిస్తున్న నగదు సీజ్

విశాలాంధ్ర-రామభద్రపురం: ఎన్నికల నేపథ్యంలోఅక్రమంగా తరలిస్తున్న నగదును పట్టుకొని సీజ్ చేశామని స్థానిక ఎస్సై జ్ఞాన ప్రసాద్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని మి ర్తి వలసి జంక్షన్ వద్ద గురువారం రాత్రి వాహనాల తనిఖీలు లో భాగంగా ఒక వ్యక్తి వద్ద నుంచి 89 వేల 530 నగదును స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఈ నగదుకు సంబంధించి ఎటువంటి ఆధారాలు అతని వద్ద లేవని అన్నారు. ఎవరైనా అక్రమంగా అధిక మొత్తంలో నగదు మద్యం, సారాయి తరలించిన నిల్వ ఉంచిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నగదును జిల్లా ఉన్నతాధికారులకు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కూలి కిట్టక ఇంటి ముఖం పట్టిన ఉపాధి కూలీలు



విశాలాంధ్ర - కొత్తవలస: ఉపాధి హామీ పథకం పనిలోకి వెళ్లిన కూలీలకు కూలి కిట్టక ఇకపై పనికి వెళ్లలేమని గాంధీనగర్ గ్రామానికి చెందిన కూలీలు నిరసన వ్యక్తం చేస్తూ ఇంటిముఖం పట్టారు. ఈ ఘటన శుక్రవారం కొత్తవలస మండలంలో చోటుచేసుకుంది. దీంతో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు గాడి అప్పారావు స్పందించి కూలీలతో మాట్లాడి సమస్య పరిస్కారానికి అందరం కలసి ఎంపీడీఓ కార్యాలయ అదికారులతో మాట్లాడుదామని చెప్పడంతో కూలీలు సాంతించారు. కొత్త యేడాదినుండి రోజుకు మూడువందలని చెప్పి కేంద్ర ప్రభుత్వం కూలీలను మోసం చేసిందన్నారు. ఒక్కో మనిసికి రూ. 51, రూ.61, రూ.91లు ఖాతాల్లో పడ్డాయని మండిపడ్డారు. కొలతలు పేరుతో కూలికి కోత పెడుతున్నారని గాడి అప్పారావు ఆగ్రహం వ్యక్తం చేసారు.గతంలో చెరువు పనుల వద్ద వేసవిలో టెంట్, మంచినీరు, మజ్జిగ వంటివి ఉండేవని ఇప్పుడు అవేవీ లేవని మండిపడ్డారు. పెంచిన కూలి రేట్లను అమలు చేసి ఉపాది కూలీలకు న్యాయం చేయాలన్నారు. వ్యవసాయసాయానికి ఉపాధి పనిని అనుసందానం చేయాలన్నారు.

రాజాంలో భారీ నగదు పట్టివేత



విశాలాంధ్ర-రాజాం : ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఐ దాడి మోహన్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం రాజాం మండలం పొగిరి చెక్ పోస్ట్ వద్ద పాలఖండ్యం నుంచి రాజాం వెళ్తున్న కారులో తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ.5,23,300 అధికారులు గుర్తించారు. సంబంధిత నగదుకు ఎటువంటి పత్రాలు చూపించకపోవడంతో స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఇంటర్ ఫలితాలలో విజయదుందుభి మోగించిన లక్ష్మీ గణపతి కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్/దత్తిరాజేరు: ఇంటర్ ఫలితాలలో కె ఎల్ పురం లో ఉన్న స్థానిక లక్ష్మీ గణపతి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుభి మోగించారు. ఇంటర్ ఫలితాలలో జిల్లాలోనే ప్రథమ స్థానంలో కళాశాల విద్యార్థులు నిలిచారని ప్రిన్సిపల్ ఎల్ శివకుమార్ తెలిపారు. 1000/989 మార్కులతో ఎంపీసీ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థి రుంకాన గాయత్రి ప్రథమ స్థానంలో నిలిచిందని, 470/463 మార్కులతో మొదటి సంవత్సరం విద్యార్థి కావలి నాగ వినాయకుమార్ అత్యధిక మార్కులు సాధించారన్నారు. విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ , ప్రిన్సిపల్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

బొడ్డవర మాజీ సర్పంచ్, వార్డు సభ్యులతో సహా 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జయహెూ బీసీ కార్యక్రమంలో పాల్గొన్న విశాఖ పార్లమెంట్ ఉమ్మడి పార్టీ ఎంపీ అభ్యర్థి మతుకుమల్లి శ్రీభరత్, శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, రాష్ట్ర కార్యదర్శి గొంప కృష్ణ, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ సమక్షంలో మండలం లోని బొడ్డవర పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో సహా 50మంది వైసీపీని వీడి టీడీపీలో చేరారు. పోతనాపల్లి గ్రామం నుంచి మానస కన్వెన్షన్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మహిళల కోలాటంలో పాల్గొన్నారు. అలాగే ఎన్నికల శంఖారావంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో జయహెూ బీసీ కార్యక్రమం నిర్వహించారు. గత 40 సంవత్సరాలుగా బీసీలు తెలుగుదేశం పార్టీకి అండగా ఉంటున్నారని, అన్న ఎన్టీరామారావు తెలుగుదేశం పార్టీని తెలుగు వాళ్ల కోసం, బీసీల కోసం పెట్టారని కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్, ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి గుర్తు చేశారు. ప్రజలకి కూడు, గుడ్డ, నీడ సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి పేదలకు పెన్షన్ పథకం, పక్కా గృహాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, రాజకీయ ఉద్యోగ విద్య అన్ని రంగాల్లో కూడా పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కుని కల్పించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఎస్.కోట మండలం మూల బొడ్డవర పంచాయతీ వైసీపీకి చెందిన మాజీ సర్పంచ్ కరగాని సత్యనారాయణ, వైస్ సర్పంచ్ ఆదారి అప్పారావు, వార్డ్ మెంబర్లు శిరగం రాము, కొర్రి అప్పారావు, సోమల చిన్నాలమ్మ, మాజీ మెంబర్ ఆల్తి బంగారు రాజు, పెంటకోట తారరావు, గ్రామ పెద్దలు గమ్మిల చిన్నబాబు, కేత గంగులు, డిప్పల భీమరాజు, గమ్మిల అశోక్, చుక్కవానిపాలెం గ్రామానికి చెందిన వాసిరెడ్డి సన్యాసి నాయుడు, నాగేశ్వ రరావు, పెంట శ్రీరాములు, పెంట సత్యం, బండారు వెంకటరమణతో సహా వైసీపీకి చెందిన 50 కుటుంబాలకి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి కూటమి ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

జగన్ ను ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత అందరిదీ

డిసిసిబి చైర్మన్ చిన రామునాయుడు

విశాలాంధ్ర-వేపాడ: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి నవరత్నాలు అందాలంటే ముఖ్యమంత్రిగా జగన్ గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని డిసిసిబి చైర్మన్ వి.వి.చినరాము నాయుడు అన్నారు. మండలంలోని ఆకుల సీతంపేట గ్రామంలో గురువారం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాలను గుర్తెరిగి మరల వైసిపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. అలాగే నియోజకవర్గ ఎమ్మెల్యేగా కడుబండి శ్రీనివాసరావుని ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి అత్యధిక మెజారిటీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శానాపతి అప్పారావు వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, గ్రామ సర్పంచ్ సుంకరి రమణమ్మ, ఎంపీటీసీలు తొండవరపు వెంకటరమణ, రాయవరపు రాజీవ్, నాయకులు బోజంకి రామునాయుడు, కోలా సతీషు, గొంప వేమన రాము, కండిపల్లి పెదనాయుడు, ముదారపు ఈశ్వర రావు, నవుడు శ్రీను, దుల్ల అప్పన్న దొర, నాగిరెడ్డి జగన్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ లేక ఆదాయ కుల ధ్రువ పత్రాలు జరగక విద్యార్థులు ప్రజలు ఇక్కట్లు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో తహసిల్దార్, కుర్చీ ఖాళీగా ఉండటంతో ఆదాయ కుల పత్రాలు బ్యాంకు ఋణా మార్జిన్ కొరకు మాన్యు వల్ వన్.బి నిమిత్తం వచ్చిన ప్రజలు విద్యార్థులు చాలా ఇక్కట్లు గురవుతున్నారు. నెలలో ఎప్పుడు వచ్చిన తాహసీల్దార్ మండలానికి రావడం లేదని మండల ప్రజానీకం గుసగుసలు ఆడుకుంటున్నారు. మాన్యువల్ వన్ బి లేక సరైన్టైంలో బ్యాంకు రుణమాఫీ చేసుకోలేక రైతులు చాలా అవస్థలు పడుతు న్నారు. విద్యార్థులకు కేజీ టు పీజీ వరకు ప్రతిదానికి ఆదాయ కుల ధ్రువ పత్రాలు చాలా అవసరం కనుక ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇన్చార్జ్ తాహసిల్దార్ ఉండేటట్లుగా తగు చర్యలు తీసుకుంటారని మండల ప్రజానీకం కోరుకుంటున్నారు.

మీడియా సెంటర్‌ను పరిశీలించిన అబ్జర్వర్

విశాలాంధ్ర-విజయనగరం: ఎన్నికల సందర్భంగా కలెక్టరేట్‌లో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన మీడియా సెంటర్‌ను రాష్ట్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు రామ్మోహన్ మిశ్రా శుక్రవారం సందర్శించారు. వివిధ నియోజకవర్గాల మ్యాపులు, వాటిపై పొందుపరిచిన అంశాలను ఆయన తిలకించారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పి దీపిక, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్డి అనిత, డిఐపిఆర్ఓ డి.రమేష్ ఇతర అధికారులు కూడా ఉన్నారు.

వైసీపీలో చేరిన అరిగిపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాలు

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎస్.కోట పార్టీకార్యాలయంలో వేపాడ మండలం, అరిగిపాలెం గ్రామానికి చెందిన 10 కుటుంబాల వారు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కుంభా రవిబాబు ఆధ్వర్యంలో అరిగిపాలెం వైసీపీ నాయకులు సన్యాసిరావు, ఎంపీటీసీ టీవీ రమణ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీలో చేరినవారికి ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పార్టీ కండువాలు వేసి సాదరంగా స్వాగతించారు. మా పార్టీలో చేరడం సంతోష కరం. మీ గ్రామాభివృద్ధి కోసం అడిగిన పనులను తప్పకుండా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపించడానికి మీరందరు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోక్, కల్చరల్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు, మండల యువజన అధ్యక్షుడు ఉగ్గిన శ్రీను, ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వమే

రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల జోస్యం

విశాలాంధ్ర-రామభద్రపురం : రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ జోస్యం చెప్పారు. శుక్రవారం కొత్తరేగ గ్రామంలో జయహెూ బిసి సదస్సు ఆ గ్రామ సర్పంచ్ మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడారు. చట్టసభల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతతెలుగుదేశం ప్రభుత్వంకే దక్కుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఎంతో అవసరమని అన్నారు. రాష్ట్రానికి ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క పరిశ్రమ కూడా రాలేదని ఉన్న పరిశ్రమలు పారిపోయాయని అన్నారు. నిత్యావసర సరుకులధరలు ఆకాశాన్ని తాకాయని అన్నారు. జాబు కావాలంటే కచ్చితంగా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం మనందరి బాధ్యతని అన్నారు. కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, మండల పార్టీ అధ్యక్షులు కరుణ మ్ విజయభాస్కర్, ముచ్చర్ల వలస సర్పంచ్ శంకర్, నరసాపురం సర్పంచ్ వెంకట నాయుడు, రామభద్రపురం సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, రామభద్రపురం ఎంపీటీసీ 2 వసంత తిరుపతిరావు, తెలుగు యువత అధ్యక్షులు రాంబాబు మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు. ఎన్ శ్రీనివాసరావు, గొల్లలపేట సర్పంచ్ ప్రతినిధి ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు. ...

ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి జగన్‌కి మద్దతు ఇవ్వండి

జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష శ్రీనివాసనాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి: 138 బూత్ పరిధిలో వైస్సార్సీపీ ఇంటింటా ఎన్నికల ప్రచారంలో తన పాలనలో మీకు మంచి జరిగితేనే ఓటు వేయండి అని చెప్పిన దమ్మున్న నాయకులు సీఎం జగన్ అని అన్నారు. శుక్రవారం చీపురుపల్లి సచివాలయం 5 పరిధిలో 138 బూత్ పరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం భాగంగా సెగిడివీధి, బజారువీధి, కస్పావీధి, మెయిన్‌రోడ్ లో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగగిరి సుధారాణి స్థానిక నాయకులు మే 13వ తారీఖున జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్‌గుర్తుపై ఓట్ వేసి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. చీపురుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులుగా బొత్స సత్యనారాయణ, విజయనగరం పార్లమెంట్ సభ్యులుగా శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయుచున్నారు కావున మీ రెండు ఓట్లును ఒకటి ఎమ్మెల్యేకు, మరొకటి ఎంపీకు ఫ్యాను గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించమని ప్రతి ఒక్కరినీ కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా వైస్సార్సీపీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, మాజీ ఎంపీటీసీ తీగల శ్రీదేవి, వార్డు మెంబెర్ కుప్ప రాంబాయి, బుంగ కనకేశ్వర రావు, వాసు, ప్రభాత్‌కుమార్, చంద్రశేఖర్ గుప్త, అద్దురి కృష్ణ, రోబ్బి దాలయ్య, రోబ్బి మహాలక్ష్మి, అద్దురి భారతీ, దయంత్రి శ్రీను, ఆశపు శ్రీను, నారాయణ శెట్టి సోమేశ్, పోటోజు సన్యాసి రావు, బోనేల నాగేంద్ర, బుంగ సంతోష్, వినోద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రానున్నది కూటమి ప్రభుత్వమే

అట్టాడ, కుమరాంలో కొండపల్లి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-జామి: రాష్ట్రంలో రాక్షసపాలన అంతం అవుతుందని, రాష్ట్ర సంక్షేమమే లక్ష్యంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వమే వస్తుందని గజపతినగరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కుమరాం, అట్టాడ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఆయా గ్రామాలలో శ్రీనివాస్‌కు స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన జయహెూ బీసీ సదస్సు కార్యక్రమంలో శ్రీనివాస్ పాల్గొన్నారు. రాష్ట్రం పూర్తిగా అప్పులఊబిలో కూరుకుపోయిందన్నారు. చంద్రబాబునాయుడు మాత్రమే రాష్ట్రాన్ని అప్పుల నుంచి గట్టెక్కించి అభివృద్ధి వైపు పరుగులు పెట్టేలా చేయ గలరని తెలిపారు. సంక్షేమ కార్యక్రమాలు అంటే అప్పు చేసి నగదు ఇవ్వడం కాదని, సంపదను సృష్టించి సంక్షేమం చేయాలన్నారు. జగన్‌కు పరిపాలన తెలియదని, నచ్చిన విధంగా పాలన చేసి రాష్ట్రాన్ని మరో 20 ఏళ్ళు వెనక్కి తీసుకువెళ్ళాడన్నారు. ప్రజలు ఆలోచించి తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి మద్దతు ఇవ్వాలన్నారు. ఈప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు పి. స్వామినాయుడు, పార్లమెంటరీ పార్టీ నేత కొత్తలి సూర్యారావు, క్లస్టర్ ఇన్‌చార్జి సబ్బవరపు సత్యనారాయణ, సీనియర్ నేతలు ఎన్నింటి అప్పలరాజు, ముకుంద శ్రీను, బండారు జగన్, జాగరపు వేణు, బీజేపీ మండల అధ్యక్షురాలు ఆదిలక్ష్మి, జనసేన నేతలు పాల్గొన్నారు.

వైసీపీ నేత సుంకరి టీడీపీలో చేరిక

కుమరాం పంచాయతీలో వైసీపీ సీనియర్ నేతగా ఉన్న సుంకరిరామకృష్ణ తన అనుచరులతోపాటు శుక్రవారం టీడీపీలో చేరారు. టీడీపీఅభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ వారికి కండువా వేసి ఆహ్వానించారు. సుంకరిరామకృష్ణ తోపాటు పిన్నింటి సత్యనారాయణ, రామారావు, లెంకశ్రీను తదితర 20 కుటుంబాలు టీడీపీలో చేరినట్లుగా తెలిపారు. వీరికి స్థానిక నేతలు ఆహ్వానం పలికారు.

యువత జీవితాలు మారాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : యువత జీవితాలు మారాలంటే అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. ఎస్.కోట శివారు బర్మాకాలనీలో శుక్రవారం ఎన్నికల ప్రచారంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోళ్ల లలిత కుమారి, ఎస్.కోట మండల వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాణికి కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టి అభివృద్ధిని మర్చిపోయిందని ఎద్దేవాచేశారు. అందుకే అభివృద్ధి జరగాలంటే తప్పకుండా తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని కోరారు. సుధారాణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకురాకుండా ఉన్న పరిశ్రమలను తరిమేసి సంక్షేమ పథకాలు అంటూ వాటి కోసం అప్పులు చేశారని విమర్శించారు. తెలుగుదేశం హయాంలో పరిశ్రమలు అనేకం వచ్చాయని, అందుకే మరిన్ని పరిశ్రమలు రావాలంటే తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కావాలన్నారు. అందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి కోళ్ల లలిత కుమారిని, ఎంపీ అభ్యర్థి శ్రీభరత్ ని గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం నాయకులతో కలిసి ఆ ప్రాంతంలోని ఇంటింటికి వెళ్లి కూటమి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు కరపత్రాల ద్వారా వివరించారు. మహిళ రైతు యువత వెనుకబడిన తరగతుల సాధికారత బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలి ఏజెండా బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ (బాబు సూపర్ 6) మ్యానిఫెస్టో గురించి ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల తెలుగుదేశం,జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

దిష్టి బొమ్మల్లా నిలిచిన బిల్డింగ్ పనులు

విశాలాంధ్ర-తెర్లాం: మండల లో లోచర్ల గ్రామానికి చెందిన నాడు నేడు పథకం లో మంజూరు అయిన స్కూల్ బిల్డింగ్, మరుగుదొడ్లు,వంటగది కు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు సకాలం లో కమిటీ ఖాతాలో పడినప్పటికీ , ఇప్పటికీ పనులు పూర్తి కాలేదని దిష్టి బొమ్మల్లా బిల్డింగ్ పనులు నిలిచిపోయాయి అని స్థానిక గ్రామ ప్రజలు విలేకర్ల తో వాపోతున్నారు.ఈ విషయం పై ఆ గ్రామ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఊసర్ల.పద్మ శ్రీ నీ పనులు ఎందుకు నిలిచిపోయాయి అని వివరాలు కోరగా సిమెంటు కొరత వలన పనులు నిలిచిపోయాయి అని , సిమెంట్ ఎక్కడా లేదని , గవర్నమెంట్ నుంచి రావలసిన సిమెంట్ రాలేదని , ఎవ్వరు దగ్గరకు వెళ్లిన సిమెంటు ఇవ్వడం లేదని , ఇప్పటికీ కమిటీ ఖాతాల్లో సుమారు 11 లక్ష లు కు పైగా గవర్నమెంట్ వెయ్యడం జరిగింది అని , అందులో 3 లక్ష లు రూపాయిలు విత్ డ్రా చెయ్యడం జరిగింది అని , గ్రానైట్ పలకలు తెప్పించడం జరిగింది అని, స్కూల్ కు కావలసిన డోర్ లకు ఆర్డర్ ఇచ్చామని, రెండవ ఫ్లోర్ కు గోడలు కట్టడం జరిగింది అని మిగతా పనులు, సిమెంట్ వచ్చిన వెంటనే చేపడతామని లోచర్ల స్కూల్ హెచ్ ఎం విలేకర్ల తో తెలిపారు. ఈ విషయాలు ఇలా ఉండగా స్థానిక నాయకులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మా గ్రామం లో నాడు నేడు స్కూల్ పనులు నత్త నడకన సాగడం లో అంతరాయం ఏమిటో అర్థం కాలేదు అని , సకాలం లో నిధులు మంజూరు అయినప్పటికీ మా గ్రామ విద్యార్థులు కు ఈ బిల్డింగ్ పనులు పూర్తి అవ్వక పోవడం తో తీరని లోటు అని , వై ఎస్సార్ ప్రభుత్వం లో మా గ్రామానికి మంజూరు అయిన స్కూల్ సకాలం లో పూర్తి అవ్వకుండా ఉండిపోవడం తో అభివృద్ధి లో వెనుక పడ్డాము అని ఇప్పటికీ అయిన పై అధికారులు దృష్టి పెట్టి పనులు త్వరగా పూర్తి చెయ్యాలని ఆ గ్రామ పలువురు నాయకులు కోరుతున్నారు.

రాష్ట్రంలో రెండవ గ్రోసరీఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్

విశాలాంధ్ర-విజయనగరం: భారతదేశంలోని స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ ఫ్లిప్‌కార్ట్ విశాఖపట్నంలో తన కిరాణా ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాన్ని ప్రారంభించడం ద్వారా తమ కార్యకలాపాలను విస్తరించిందని హెరిటేజ్ ఫుడ్స్ సీఈఓ శ్రీదీప్ కేశవన్, ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పొరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్, ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ హెడ్, వైస్ ప్రెసిడెంట్ హరి కుమార్ తెలిపారు. స్థానిక వినియోగదారులకు మరుసటి రోజు కిరాణా డెలివరీలను అందిస్తోందన్నారు. ఫ్లిప్‌కార్ట్ తమ స్థానిక వినియోగదారుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని, ఫ్రీడమ్ హెరిటేజ్ వంటి ప్రముఖ ప్రాంతీయ బ్రాండ్ల క్యూరేటెడ్ శ్రేణిని అందిస్తుందని, అలాగే డైరీ, గుడ్లు, చాక్లెట్లు, స్టేపుల్స్, క్లీనింగ్ ఎయిడ్స్ మరిన్ని వంటి వర్గాల నుండి 6,000 కంటే ఎక్కువ ఉత్పత్తులను అందిస్తుందన్నారు. భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇ-కామర్స్ గమ్యస్థానాలలో విశాఖపట్నం ఒకటనీ ఆన్లైన్ కిరాణా సామాగ్రి కోసం ప్రధాన మార్కెట్ గా వెలుగొందుతుందన్నారు. ఇది విజయవాడ తర్వాత రాష్ట్రంలో రెండవ గ్రోసరీ ఫుల్ ఫిల్మెంట్ కేంద్రం అని చెప్పారు. ఈ కొత్త ఫుల్ ఫిల్మెంట్మె సెంటర్ దాదాపు 77,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందన్నారు. అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, శ్రీకాకుళం విజయనగరంతో పాటు విశాఖ లో రోజుకు 8,000 ఆర్డర్లను ఇది ప్రాసెస్ చేయగలదని చెప్పారు. ఈ ప్రాంతంలోని అనేక చిన్న వ్యాపారాలు, ఎంఎస్ఎంఈ, స్థానిక రైతుల జీవనోపాధి అవకాశాలను పెంపొందించడం ద్వారా ఇది దాదాపు 1,000 ప్రత్యక్ష పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టించనుందనీ తెలిపారు.

భారతీయ జనతపార్టీ మండల తీర్మానం

విశాలాంధ్ర -మెరకముడుదాం: మండలం బుదరాయవలస గ్రామంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు సరిది రామునాయుడు ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బి జె పి మండల పార్టీ అధ్యక్షులు సరిది రామానాయుడు మాట్లాడుతూ ఉమ్మడి పార్టీల అభ్యర్థి కిమిడి కళావెంకట్రావు గారి గెలుపు కొరకు ప్రతీ కార్యకర్త పనిచేయాలని తీర్మానించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రం మరియు చీపురుపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సీనియర్ నాయకులు అయినా కళా వెంకట రావు ని అత్యధిక మెజారిటీతో అసెంబ్లీకి పంపించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం కో ఇంచార్జ్ మన్నెపురి శ్రీనువాసు రావు, సీనియర్ నాయకులు అల్లూరి రామకృష్ణ రాజు, తదితరులు పాల్గొన్నారు.

బేబినాయన ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలోకి భారీ చేరికలు



విశాలాంధ్ర -బొబ్బిలి: మండలం గొంగాడవలస మరియు అన్నంనాయుడు వలస గ్రామాల నుండి వైసిపి మాజీ సర్పంచ్ గుల్ల.శ్రీనివాసరావు ,కొట్నాన.శ్రీను ,గుల్ల.లక్ష్మణ శుక్రవారం కోటలోకి వచ్చి టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బేబినాయనసమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ లోసుమారు 100 వైసిపి కుటుంబాలను గొంగాడవలస గ్రామ మాజీ సర్పంచ్ రుత్తల.రాజారత్నం నాయుడు ,మండల ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె.వెంకటనాయుడు ,మండల కమిటీ కన్వీనర్ గొంగాడ.పోలినాయుడు ,గొంగాడ.నవీన్ సహకారంతో తెలుగుదేశం పార్టీలోకి చేరినరుత్తల సూర్యనారాయణ , గొంగాడ రాము, రాములురుత్తల స్వామినాయుడు, దత్తి అప్పలస్వామి, గొల్లశ్రీరాములు, సింగారపు సూర్యనారాయణ, ఉర్లాపు రాముడు, కోస్త.వెంకటస్వామి, కొట్నాన రామారావు, నేతల.కృష్ణ, మరడాన శ్రీనివాసరావు కొట్నాన ఎల్లంనాయుడు, పోతల.అప్పారావు తదితరులు చేరారు. టిడిపి పార్టీ గెలుపు కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ను గెలిపించాలని కోరారు.

ఇంటర్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బక్కు నాయుడుపేట లో గల ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు. ఈ ఫలితాలలో ఇంటర్ మొదటి సంవత్సరానికి సంబంధించి 61 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా 55 మంది పాస్ అవ్వగా 90% ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరం నకు సంబంధించి 75 మంది విద్యార్థులు పరీక్ష వ్రాయగా71 మంది విద్యార్థులు పాస్ అవ్వగా 95శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన వారిలో ఎంపీసీ వి.శ్రావణి 955మార్కులు, బైపిసి జి. అనూష 959మార్కులు, సిఈసి జి. శ్యామల,834మార్కులు, ఎంఇసి వి.రేవతి 729 మార్కులు సాధించారన్నారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరానికి సంబంధించి ఎంపీసీ ఆర్.కోమలి 434 మార్కులు, బైపిసి పి.అఖిల 402మార్కులు, సీఈసీ బి. నిరోక్ష 311 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.ఇంత చక్కని ప్రతిభకనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వర రావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

గురుకుల విద్యార్థినిలు విజయ కేతనం

పాఠశాల ప్రిన్సిపాల్ టీ.ఎం. ఫ్లోరెన్స్

విశాలాంధ్ర-వేపాడ: మండల కేంద్రమైన వేపాడ శివారు బక్కు నాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఇంటర్మీడియేట్ విద్యార్థినిలు విజయ కేతనం ఎగరవేశారని పాఠశాల ప్రిన్సిపల్ టి ఎం ఫ్లోరెన్స్ తెలిపారు. పాఠశాలలో చదువుతున్న ద్వితీయ ఇంటర్ కి సంబంధించి 70 మంది విద్యార్థినిలు పరీక్షకు హాజరవ్వగా 70 మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారన్నారు. అలాగే ప్రథమ ఇంటర్ కి సంబంధించి 63 మంది విద్యార్థినిలు హాజరవగా 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఈ మేరకు ద్వితీయ ఇంటర్ ఎంపీసీలో వై.హరిప్రియకి 896/1000 మార్కులు సాధించగా బైపీసీ లో టీ.శైలజ 943/1000 అత్యధిక మార్కులు సాధించారన్నారు. అలాగే మొదట ఇంటర్ ఎంపీసీలో ఎం.కావ్య 445/470, మార్కులు, బైపీసీ ఇక్షిత 409/440 మార్క్సు సాధించారని,ఫలితాలు పై ప్రిన్సిపల్ టీ.ఎమ్. ఫ్లోరెన్స్ సంతృప్తం వ్యక్తం చేశారు. విద్యార్థినుల ప్రతిభ అలాగే ఉపాధ్యాయుల కృషి వలన శాతశాతం ఫలితాలు సాధించామని ప్రిన్సిపల్ ఫ్లోరెన్స్ తెలిపారు.

ఏపి మోడల్ స్కూల్ లో మెరిసిన విద్యార్థులు

విశాలాంధ్ర -తెర్లాం : మండలం లో పెరుమాలి ఏ పి మోడల్ స్కూల్ లో శుక్రవారం విడుదల అయినా ఫలితాల లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ టోటల్ 82 విద్యార్థులకు 75 మంది పాస్ అయ్యారు అని మరియు ఇంటర్ సెకండ్ ఇయర్ లో 99 మంది కి 92 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. ఫస్ట్ ఇయర్ ఎం పి సి లో శ్రీనిధి (446), సెకండ్ ఎం పి సి లో ఎల్. గిరిదర్ (938), టి. ధనలక్ష్మి (938) మార్క్ లు సాధించారు అని ఎం ఈ ఓ జే. తిరనాథ రావు, మరియు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి లక్ష్మి విలేకర్ ల తో శుక్రవారం తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో అమరావతి కాలేజ్ ప్రభంజనం



విశాలాంధ్ర -జామి: ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో మండలంలోని అలమండలో ఉన్న అమరావతి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయదుందుబి మోగించారు. మొదటి, ద్వితీయ ఏడాది ఫలితాలలో మంచి మార్కులతో కళాశాల మరోసారి తమ సత్తా చాటుకుంది. కళాశాలలో ఇంటర్ మొదటి ఏడాది(ఎంపిసి)లో నక్కా జోష్న 460/470, కిలపర్తి వనజ 453/470,పాత్రుని వాసంతి 453/470, పాటూరు నందిని451/470 సాదించారు. ఇంటర్ ద్వితీయ ఏడాది(ఎంపిసి)లో వేచలపు లక్ష్మి ప్రసన్న 956/1000, మిడతాన రమ్య 952/1000 మార్కులు సాదించారు. ప్రతిబ సాదించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ భాస్కరరావు , అధ్యాపకులు స్వీట్లు తినిపించి అభినందించారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీబాలాజీ విజయకేతనం

విశాలాంధ్ర-జామి: ఇంటర్ ఫలితాలలో మండలంలోని భీమసింగిలో ఉన్న శ్రీబాలాజీ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగురవేసారు. ఫలితాల్లో జిల్లా స్థాయిలో పోటీ పడి ఉత్తీర్ణత సాదించారు. కళాశాలలో ఇంటర్ మొదటి ఏడాది ఎంపిసిలో సిహెచ్. శివజ్యోతి460/470, ఇంటర్ ద్వితీయ ఏడాది బైపీసీలో సిహెచ్. హేమలత 967/1000 మార్కులు సాదించారు. కళాశాలలో మొదటి ఏడాది విద్యార్థులు 75శాతం, ద్వితీయ ఏడాది విద్యార్థులు 80శాతం ఉత్తీర్ణత సాదించారని కళాశాల కరస్పాండెంట్ కొత్తలి సూర్యారావు తెలిపారు. వీరిటోపాటు ఇంటర్ ఒకేషనల్ విభాగంలో జె.రోహిత్477/500, ద్వితీయ ఏడాదిలో కె. అపర్ణ 967/1000 మార్కులు సాదించారని తెలిపారు. ఇంతటి విజయాన్ని సాదించిన విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్‌తోపాటు ఎబీ రమణమూర్తి, ప్రిన్సిపాల్ లక్ష్మణరావు, సురేష్‌లు అధ్యాపకులు స్వీట్సు తినిపించి అభినందించారు.

ఇంటర్‌లో పెదమానాపురం విద్యార్థి ప్రతిభ

దత్తిరాజేరు : మండలంలోని పెదమానాపురం గ్రామానికి చెందిన మార్పిన అప్పలనాయుడు, వాణి దంపతుల పుత్రుడు మార్పిన శరత్ చంద్ర ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 462/470 అత్యధిక మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచాడు. విద్యార్థికి పలువురు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. ...